# యవ్వనం కాటేసింది

ఎక్స్‌క్యూజ్ మీ! మీరు బెర్త్ ఖాళీ చేస్తారా? ఇది నేను రిజర్వేషన్ చేయించుకున్నాను'' చిలక పలుకుల్లాంటి తియ్యని మాటలకు ఓసారి ఉలిక్కిపడి మళ్ళీ సర్దుకొని— ''ఓ వై నాట్'' ఇంకో బెర్త్‌లోకి జరిగాడు రంగనాథ్. ఓ సూట్ కేస్, ఓ బ్యాగ్ హడావిడిగా బెర్త్ ప్రక్కన సదిరి తన సీటులోకి జారిపోయింది పద్మ.

ఏదో మేగజైన్స్ తిరగేస్తున్నా రంగనాథ్ మన స్సంతా అటువైపే చూడాలని లాగుతోంది.

కళ్ళద్దాలు క్రిందికి జరుపుకుని ఓరగా చూస్తున్నాడు అటువైపు. ఆమె నిలబడి పైన ఏదో సామాన్లు సదురుతుంది. తెలుపు రంగులో మెరుస్తూ ముట్టుకుంటే మాసిపోయే అందం ఆమెది. నడుము వరకు వున్న పెద్ద జడ, సిగలో తురుముకున్న అందమైన పసుపు గులాబి పువ్వు, పసుపు పచ్చని బ్లౌజ్‌ల్లోంచి నల్లని బ్రా బిగుతుగా కనిపిస్తుంది. ఆ బ్లౌజ్ కటింగ్ బట్టి ఎక్కువ వీపు రౌండుగా, వెడల్పుగా, నునుపుగా మెరుస్తోంది. ఆమె ధరించిన లేత పసుపు రంగు చీరె ఆకాశంలో వెన్నెల కాంతిలా మురిపిస్తోంది. మొత్తానికి ఆమె సన్నజాజిలా, నాజూకు రూపంగా మల్లెలా మత్తుగా వుంది. వర్ణనాతీతమైన అందం ఆమెది.

''ఎక్స్‌క్యూజ్ మీ! ఈ సామాన్లు చూస్తుంటారా! ఒక్క నిముషం క్రిందికి వెళ్ళొస్తాను'' ప్రభాత వేళ మంచు బిందువులు ఎర్రగులాబి రేకులను అద్దుకొని చిందుతున్నట్లుగా చిరునవ్వు చిందిస్తూ పలికింది పద్మ. గుటకలు మింగుతూ ఆమె అందాన్ని తనివితీరా చూస్తున్న రంగనాథ్ కి మాట రాక 'ఊ! ఊ!!' అన్నట్లుగా తలూపాడు.

క్షణాలు గడిచిపోతున్నాయి. రైలు బయలుదేరటానికి సిద్ధంగా వుంది. చివరి సిగ్నల్ పూర్తి అయి కొద్ది కొద్దిగా కదుల్తుంది. రంగనాథ్ కంగారుగా అటు ఇటూ వెతికాడు. ఇంతలో కొన్ని మ్యాగజైన్స్ చేత పట్టుకుని వురుకుల పరుగులతో హడావుడిగా తన పెట్టెలోకి వచ్చేసింది.

''హమ్మయ్య! వచ్చారా! మీరు ఎటు వెళ్ళారో కానీ, రైలు కదిలింది నేను కంగారు పడ్డాను అంటే నమ్మండి'' తన కళ్ళద్దాలు సరి చేసుకుంటూ ఆందోళనగా చెప్పాడు రంగానాథ్.

''మరేం లేదండీ ఈ మ్యాగజైన్స్, బ్రెడ్ కొనుక్కున్నాను. అందుకే ఆలస్యం అయ్యింది'' కూర్చుంటూ బదులు చెప్పింది పద్మ.

మీరు చలం గారి నవలలు బాగా చదువుతారా? ప్రశ్నార్థకంగా మొహం పెట్టింది పద్మ.

''అవునండీ ఆయన నవలలు అంటే నాకు ఇష్టం'' మరి మీరు కూడా చదువుతారా?

''ఏవో కొన్ని నవలలు చదువుతుంటానండీ ప్రత్యేకంగా ఒక్క రచయిత అని నేను చెప్పలేను'' అలా చెప్పుకుపోతోంది పద్మ. ఆమె వైపు అలానే చూస్తుండిపోయాడు రంగనాథ్. ఇది కలా? నిజమా? ఇంత సుందరాంగి నాతో ఇలా ప్రత్యక్షంగా మాట్లాడుతోంది. ఎప్పుడు రైలు





ఎక్కినా నా సీటు దగ్గర్లో లేవలేని ముసలివాళ్ళు, తరలిపోతున్న లంబాడీ తండాలు, ఈసారి ఇంత అందాల రాసి నా సీటు దగ్గర్లో దొరకటం నా అదృష్టం! ఆనందించసాగాడు రంగానాథ్.

"ఏమిటీ మౌనం! ఏం మాట్లాడరేం? ఏం ఆలోచిస్తున్నారు" పద్మ దులిపేసినట్లుగా అడిగింది.

"మీరు సాహిత్యం— నవలలు గురించి బాగానే చెబుతున్నారే అని ఆలోచిస్తున్నాను. అన్నట్టు మీ పేరు కూడా అడగటం మరిచాను. మీ పేరు..."

"రంగనాథ్" కొద్దిగా చిరునవ్వుతో బదులిచ్చాడు.

కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయి.

"ఎక్కడ వరకు మీ ప్రయాణం" ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ ఎంక్వయిరీ వేశాడు.

"రామగుండం వరకూ."

"సాయంత్రం వేళ బయలు దేరితే మీరు అక్కడకు చేరే సరికి బాగా రాత్రివేళ అవుతుందే" ఏదో సందేహిస్తున్నట్లుగా పలికాడు రంగనాథ్.

"అవునండీ నాకు ఈ రోజుతో లీవ్ అయిపోతుంది. నేనువెళ్ళి జాబ్‌లో జాయినవ్వాలి."

"మీరు జాబ్ చేస్తున్నారా? ఏ డిపార్ట్‌మెంట్‌లో బ్యాంకులో పని చేస్తున్నానండీ. క్రితం సంవత్సరమే నాకు జాబ్ వచ్చింది... అన్నట్లు మీరు ఏం చేస్తారు?" కనుబొమ్మలు విశాలం చేస్తూ ఎదురు ప్రశ్న వేసింది ఆమె.

"నేను గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. ప్రస్తుతం బిజినెస్ చేస్తున్నాలేండి" చాలా తేలిగ్గా చెప్పాడు రంగనాథ్.

"మీరు ఎక్కడివరకో చెప్పనేలేదు."

"నేను కూడా రామగుండమే! మా ఫ్రెండ్‌ని కలుసుకోవాల్సిన పనుండీ..."

"అరే పదయిందే! మీకు ఆకలిగా లేదా? నా దగ్గర బ్రెడ్ వుంది వుండండి తీస్తాను.

తన బ్యాగ్‌లోంచి తీసి తను రెండు తీసుకుని రెండు స్లైస్‌లు రంగనాథ్ కు ఇస్తూ.

"మీరు కూడా తీసుకోండి" అంది.

"నాకు అంత ఆకలిగా లేదు" రంగనాథ్ మొహమాటంగా తలవూపాడు. ●

## అర్రిపే సమితి బాబు

"ఎందుకండీ ఆకలిని దాచుకుంటారు కొద్దిగా బ్రెడ్ తినండి. ఫర్వాలేదు" పద్మ అలా పెదవులను సున్నాలాగా చుట్టీ మాటలతో బతిమిలాడ్తుంటే బ్రెడ్ అందుకున్నాడు రంగనాథ్.

చక్కని అందం దానికి తగ్గట్టుగా చూడచక్కని రూపం. మల్లెలాంటి మనసుని ఇటువంటి అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటే నా ఆశయంలో నేను గెలుపొందినట్లే అవుతాను. జీవితాంతం ఇలా మురిపించి, మరిపించే తోడు వుండటం ఎంతో అదృష్టం. రంగనాథ్ ఊహల్లో తేలిపోతున్న తరుణంలో కాలం వేగంగా తిరిగిపోతుంది. గంటలు నిముషాల్లా గడిచిపోతున్నాయి. ప్రయాణం చేస్తున్నట్లుగా అనిపించడం లేదు. రామగుండం రానే వచ్చింది. ఎన్నోసార్లు నవ్వుకున్నారు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. పరస్పరం అడ్రసులు ఇచ్చి పుచ్చుకున్నారు.

"చూడండి రంగనాథ్ గారు మీరు, నేనూ ఒక వైపునే వెళ్ళాలి. అందుకే ఆటో తీసుకుందాము. దారి మధ్యలో నన్ను దింపి మీరు వెళ్ళిపోవచ్చు ఏం అంటారు?" ముంగురులు సరి చేసుకుంటూ వయ్యారంగా ప్రపోజ్ చేసిందామె..

★ ★ ★

మరుసటి రోజు సాయంత్రం రంగనాథ్ తన ఫ్రెండ్ శ్రీకాంత్‌తో కలిసి పద్మరూంకు చేరుకున్నారు. పలకరింపులు, పరిచయాలు అన్నీ అయిపోయాయి. కొద్ది రోజులు ఆ వూరులో గడిపి రంగనాథ్ అక్కడ్నుంచి శెలవు తీసుకుని తన వూరుకు వచ్చేశాడు.

"జీవితంలోనే ఇది అత్యంతగొప్ప అనుభూతి కాదు అనుభవం... మీల్లాంటి వారు నాకు పరిచయం అవడం నా అదృష్టం. అని మీతో ఎంతసేపు అయినా అలానే మాట్లాడుతూ గడపాలని వుంది. కానీ ఎలా ఆలోచిస్తున్నాను... ఇలా లెటర్స్ వ్రాసుకుంటూ పోతున్నాడు రంగనాథ్.

ఒకరోజు సాయంత్రం వేళ శ్రీకాంత్ పద్మ వాళ్ళింటికి వెళ్ళాడు. "హలో పద్మగారు! హ్యాపీ భర్త్ డే టూ యూ, మెనీ హాపీ రిటర్న్ ఆఫ్ ది డే" చప్పట్లు కొడ్తూ నవ్వులు చిలకరిస్తూ చెప్పాడు శ్రీకాంత్.

"మెనీ మెనీ థ్యాంక్స్" కళ్ళు అలవోకగా తిప్పుతూ అంది పద్మ.

ఈ రోజు సినిమాకు వెళ్ళదాం. అందుకే నేను ఆఫీసు నుంచి ముందే వచ్చాను.

"అది కాదు శ్రీకాంత్ బయట గాలి దుమ్ముగా వుంది. పెద్ద వర్షం రావచ్చునేమో."

"పద్మా నేను వెహికల్ మీద మళ్ళీ డ్రాప్ చేస్తానుగా. భయం లేదు. ప్లీజ్ త్వరగా బయలుదేరు."

ఏ సినిమా హాలు గాలించినా హవుస్‌ఫుల్ బోర్డులే చిన్నపాటి వర్షంతో తడుసుకుంటూ అన్ని థియేటర్లు తిరగడం పూర్తి చేశారు. వర్షం పెద్దది అయింది. పద్మ రూంకి చేరుకున్నారు.

## ఈ వారం శృంగారకథ

ఎక్కడా వెలుగులేదు. గాలివాన విపరీతంగా వస్తోంది. చెట్లు, అటు ఇటూ వూగిపోతున్నాయి. ఇంటి తలుపులు బిగించేశాడు. రూంలో అగ్గిపెట్టె గీసి కొవ్వొత్తి వెలిగించాడు.

"నేను చెబుతూనే వున్నానుగా వర్షంలో ఎలా తడిసి పోయామో చూడు శ్రీకాంత్. బట్టలు మార్చుకుంటోంది పద్మ. శ్రీకాంత్‌కు యమ థ్రిల్లింగ్‌గా వుంది.

తడిసిన పద్మ తల నీళ్ళు కారుతోంది. ఆమె పొడుగు జడ, సన్నని నడుం, నున్నగా మెరిసే వీపు, వెడల్పాటి పిరుదులు, చూడ చక్కని ఎత్తు, తడిసిపోయిన తెల్లని బ్లౌజుల్లోంచి నల్లని బ్రా బిగువులు. ఆవేశం ఆపుకోలేక పోతున్నాడు శ్రీకాంత్. ఆమె గదిలోకి వెళ్ళాడు సూటిగా వెనుక నుంచి చేతులు ఆమె భుజాలపై వేశాడు. పద్మ

తప్పించుకోవాలని ప్రయత్నం చేసింది. కానీ కౌగిలిలో బంధించాడు. తొలిసారి తగులుతున్న స్పర్శ! ఎన్నో పుస్తకాలలో యవ్వనం సెగలు, పొగలు గురించి చదివింది. పెదవులను, ముని పంటితో కొరుక్కుంది. మెలికలు తిరిగింది అదే అనుభవం ఇప్పుడు ప్రత్యక్షంగా జరుగుతుంది. నరాలు జివ్వుమంటున్నాయి. బయట వర్షం ఆమె అతడు కూడా పూర్తిగా తడిసిపోయి వున్నారు. ఏదో హాయి అప్పుడప్పుడే పద్మలో ... మల్లెపూలు పరిమళంలో మత్తు ఎక్కి మరిపించే మైకంలో దిగాడు శ్రీకాంత్ ఒకరి పెదవులతో ఒకరి పెదవులు కలిపేసుకున్నారు. అధరామృతాలు గ్రోలుకున్నారు. తెల్లని ఆమె కంఠం పై నుంచి పెదవులతో రాసుకుంటూ ఆమె ఎద సంపదకు వచ్చాడు. బ్లౌజ్ తడిసివుంది. మెల్లిగా హుక్స్ తప్పించాడు. చల్లగా, ముద్దగా బ్రా తగిలింది. సుతారంగా వీపుపై ముద్దులు పెట్టాడు. బ్రా హుక్ లాగేశాడు.. ఆమె వేడిగా సలసల కాగిపోతోంది. బాహూ మూలాల్లోంచి వేడి వేడి ఆవిరులు వస్తున్నాయి. కోణాలో తప్పించాడు. ఆమెలో వేడి చివరి అంచుకు చేరుతోంది. నడుంకు చుట్టీ వున్న స్కర్ట్ తడిసి వుండటం వల్ల ముద్దగా క్రింద పడిపోయింది. అంతే శ్రీకాంత్‌కు అమృత భాండం దొరికినంత అనుభూతి కలిగింది. బాధగా ఒక్కసారిగా మూలిగింది. పచ్చిక బయలుపై మంచు తోరణంలా ఛదింమతూ పోతున్నాడు. ఆమె తియ్యని మూలుగులు శ్రీకాంత్‌ను ప్రోత్సహిస్తున్నాయి.

"ఈ రోజుకు ఇక్కడే వుండవచ్చు కదా! ఏమిటీ అంత తొందర" పద్మ, శ్రీకాంత్ షర్ట్ గుండీలు పెడ్తూ అడిగింది.

"నీకు తెలియదు పద్మ. జరుపుకొనేది ఏదో గుట్టుగా జరుపుకోవాలి. నా శ్రీమతికి తెలిసినా, మీ అన్నయ్యకు తెలిసినా మన జీవితాలు నాశనం అవుతాయి. మరి నేను వెళ్ళొస్తా" శ్రీకాంత్ బయటకు దారితీశాడు.

రంగనాథ్ పద్మను ఓ దేవత అనీ, నైతిక విలువలు పతనమైన ఈనాటి సమాజంలో, ఈ కుళ్ళు సంఘంలో పద్మ తులసి మొక్కల్లాంటిది అనీ, ఆమె లక్కీ నా ప్రేయసి ఇలా డైరీలో పేజీ పేజీలు నింపుకుంటున్నాడు.

"కొన్ని కవితలు పద్మపై వ్రాసుకున్నాడు. అవి పద్మకు చూపించి ఆమె మెప్పు పొందాలి. ఆ సుందర మామిడి చివురాల్లాంటి లేత నాజూకు పెదవులపై నా ప్రేమ అధ్యాయానికి శ్రీకారం చుట్టాలి. ఇలాంటి నిర్ణయం తీసుకుని పద్మ దగ్గరకు పయనం అయ్యాడు రంగనాథ్.

రంగనాథ్ రామగుండం చేరుకుని తన మిత్రుడు శ్రీకాంత్‌ని కలుసుకున్నాడు.

పనులమీద బిజీగా తిరుగుతున్నట్లు కనపడే శ్రీకాంత్‌ను తనతో గడపమని అడగలేక పోయాడు రంగనాథ్.

రంగనాథ్ ఒక్కడే బయలుదేరి పద్మ రూంకు చేరుకున్నాడు.

"హల్లో పద్మగారు" బావున్నారా.

"మీరా! రంగనాథ్ గారు నమస్కారం! రండి, రండి."

"నేను వ్రాసిన లెటర్స్ అన్నీ అందుతూనే వున్నాయనుకుంటా" కొంచెం సందేహంగా అడిగాడు రంగనాథ్.

"ఆ— అవునండీ. అందుతూనే వున్నాయి. మీరు చాలా బాగా వ్రాస్తారు. మీరు మేధావి. మీరు పండితులు. మీరు ఓ విజ్ఞానగని, మీరు సీనియర్ మీ ముందు నేను ఎంత? ఇలా రంగనాథ్ ను పద్మ పొగడ్తూ ఓ ఉత్తరాల రచయితగా, నీతిసిద్ధాంతాలు, సంస్కృతి విలువలు బోధించే పాత చింతకాయ పచ్చడి క్రింద లెక్కించి ఏవో ముక్తసరిగా నాలుగు మాటలు మాట్లాడింది.

"ఎన్నో, ఎన్నో భావాలు ఉపయోగించి, అందినంత వేగంగా ఆమెపై శృంగార అసుకువిత్వం చెప్పాలని, గంటలు గంటలు ఆమెతో మాట్లాడి, ఆమెపై తనకున్న ఘాటు ప్రేమను వర్ణించి వర్ణించి చెప్పాలని రెక్కలు కట్టుకుని వాలిన రంగనాథ్ కు ఆమె నడవడికి, ఆమె మాటలు అప్ప చెప్పేతీరు కొంత అసంతృప్తిని తెచ్చిపెట్టింది. మనసు పడేలా అనిపించినా రంగనాథ్ ఆరోజు అక్కడ్నుంచి శెలవు తీసుకుని శ్రీకాంత్ ఇంటికి చేరుకున్నాడు.

శ్రీకాంత్ భార్య రమ, రంగనాథ్ లు చాలా సేపు పిచ్చాపాటిగా మాట్లాడుకున్నారు. ఇదివరలో శ్రీకాంత్ చాలా బుద్ధిగా వుండేవారనీ, ఇప్పుడు ఆయన రోజూ డ్రింక్ చేసిరావటం, తనను ఇష్టం వచ్చినట్లు కొట్టడం ఆఫీసు ఎగ్గొట్టడం ఇవన్నీ చేస్తున్నారని చెప్పుకుంటోంది శ్రీకాంత్ భార్య రమ.

ఇదివరలో నేను అంటే తనకు ప్రాణం అనీ, నా కొంగు పట్టుకు తిరిగే వారు ఒక్కసారే ఇలా ఎందుకు మారిపోయారో అర్థం కావడం లేదని తన బాధను వ్యక్తం చేసి చెబుతోంది రమ.

"నేను కారణం తెలుసుకుని గట్టిగా మందలిస్తాను. బాధపడవద్దు" అని అభయం ఇచ్చాడు రంగనాథ్.

మరుసటి రోజు రంగనాథ్ తన స్వంతవూరుకు ప్రయాణం అయి పద్మకు చెప్పి వెళ్ళాలని ఆమె రూం చేరుకున్నాడు. తను వర్ణించి వ్రాసిన కవితల పుస్తకం కూడా ఆమెకు ధైర్యం చేసి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. రాత్రి తొమ్మిది గంటల వరకు నిరీక్షించి చూశాడు. తన నిరీక్షణకు ఫలితంగా ఓ దృశ్యం అతని కంట పడింది.

శ్రీకాంత్ తన వెహికల్ పై పద్మను, డ్రాప్ చేసి వెళ్ళిబోతున్నాడు. బైబై చెప్పుకోవడాలు, మల్లెల అలంకరణలు, ఎందుకో ఆ దృశ్యం రంగనాథ్‌లో అనుమానపు బీజం నాటుకుంది. క్షణ



రాజీవ్ గాంధీ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ రాజీవ్‌ని తలుచుకునే ఓ కార్యక్రమానికి ఉపన్యాసకునిగా శశికపూర్‌ని పిలిచారు. ముందు బాగానే మొదలు పెట్టాడు గాని ఆఖరికి సుత్తి కొట్టడం ప్రారంభించాడు శశికపూర్. జనం చప్పట్లు కొట్టడం ప్రారంభించారు. ఆ

## శశికపూర్ దెబ్బ తిన్నాడు

చప్పట్లని అభినందనలుగా అపార్థం చేసుకున్న శశికపూర్ ఇంకా విజృంభించి మాట్లాడసాగాడు. దాంతో జనం ఆయన మాటలు వినిపించకుండా చప్పట్లు కొట్టసాగారు అప్పుడర్థం చేసుకున్న శశికపూర్ వెంటనే ఉపన్యాసం ముగించాడు.

కాలం మొద్దుబారిపోయాడు. మళ్ళీ తేరుకుని అసలు పరిస్థితి అంతా అర్థం చేసుకోవడానికి ఎంతోకాలం పట్టలేదు. పద్మ అంటేనే నరనరాల్లోంచి అసహ్యం పుట్టుకొచ్చింది. చదువుకొని పైగా ఉద్యోగం వెలగబెడ్తూ, కన్నవారి కళ్ళు కప్పి, ఈ పని చేయటానికి సిగ్గులేదు. చదువుకొని నేర్చుకున్న సంస్కారం ఇదేనేమో. ఏది ఏమైనా నాకు బుద్ధి వచ్చింది. నా కళ్ళు తెరిపించావు. పెద్దవాళ్ళూ బలవంతంగా సంబంధాలు చూసి, పెళ్ళి చూపుల సంతలో అమ్మకాలు జరపడం అమానుషం అనుకున్నాను. కానీ వాళ్ళు ఎందుకు అలా చేస్తున్నారో, దానికి కారణం ఏమిటో, నాకు ఇప్పుడు బోధపడింది. పద్మ అంటేనే కక్ష, కసి, అతనిలో వుడికిపోతున్నాయి. అక్కడ్నించి బయలుదేరి, తను వెళ్ళవల్సిన రైలుకు అందుకున్నాడు. తన వూరు చేరుకున్నాడు.

కొద్దిరోజులు అలా గడిచిపోయాయి. శ్రీకాంత్ దగ్గర్నుంచీ లెటర్ వచ్చింది.

"సారీ! రంగనాథ్! నీవు మా వూరు వస్తే నీతో నేను సక్రమంగా గడపలేదు. అన్నట్లు నీవు ప్రేమించి పెళ్ళి చేసుకోవాలన్న ఆశయం గలవాడివి అని నాకు తెలుసు. అనుకోకుండా నీవు లైక్ చేసే పద్మ నా వలలో పడింది. ఈ రోజుల్లో వైగిల్, ఫ్యాషన్స్, కటింగ్‌లు ఇస్తూ డబ్బు ఖర్చు పెడితే అదే ప్రేమకు ఆకర్షణ. ఒకటికి నాలుగుసార్లు చూడడం, ఒకటికి పదిసార్లు తిరగడం, కొంతసేపు మాట్లాడటం, సినిమాలకు వెళ్ళడం ఇదే ఈ కాలపు ప్రేమ. అయినా నీ పద్మ చాలా మోడరన్, మా మనస్సులు మా కలియిక కోసం ఉబలాట పడ్డాయి. కలిశాము. ఇందులో తప్పేముంది. అయినా నీవు ఎక్కడో వూరులో వుండి వ్యాపారంలో నిండా మునిగిపోయి, మనస్సులో అంతా నీ రూపమే పద్మా అంటూ డైరీలో వ్రాసుకుంటే ఏం ప్రయోజనం. ఇది కాళిదాసు వ్రాసిన మేఘసందేశం రోజులు కావు రంగనాథ్. ఏది ఏమైనా నీ మనస్సుని కష్టపెట్టాను. క్షమించగలవు. రంగనాథ్ ఈ లెటర్‌ని ముక్కలు ముక్కలు క్రింద చించి పారేశాడు.

పద్మ పేరును మరిచిపోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. తన మనో ఫలకం పై నుంచి ఆమె చిత్తరువును క్రమేణా తుడిచేస్తున్నాడు. కాలం నెలనెలలుగా గడిచిపోతుంది. ఇంతలో రంగనాథ్‌కు టెలిగ్రాం వచ్చింది.

"పద్మ డేంజరస్ వెంటనే బయలు దేరి రమ్మని వుంది" అది తెలుసుకున్న రంగనాథ్‌కి ఏం చేయాలో దిక్కు తోచలేదు. కారణం ఏమై వుంటుంది. ఆలోచించాడు. ఏం వుంటుంది. గొడవలు వచ్చి వుంటాయి. పాయిజన్ తీసుకొని వుంటుంది. ఓ పక్క రంగనాథ్ దవడ కండరాలు బిగుసుకున్నాయి. అప్రయత్నంగా నవ్వుకున్నాడు. సాగినంతకాలం ఇద్దరు సాగించి వుంటారు పాపం. ఇప్పుడు మంటల్లో పడిపోయారు. నేను ఎందుకు వెళ్ళాలి నాకు అనవసరం! కాదు వెళ్ళాలి. వెళ్ళతాను. నన్ను మోసం చేసినందుకు నా ఆత్మవిశ్వాసంపై దెబ్బ కొట్టినందుకు కసిగా చూసి గేలి చేసి కక్ష తీర్చుకోవాలి రంగనాథ్ ప్రయాణం అయి అక్కడికి చేరుకున్నాడు.

"హాస్పిటల్‌లో వున్న పద్మ వార్డు కేసి నడిచాడు. బెడ్‌పై పద్మ కనిపించింది. ఆమె ప్రక్క ఇద్దరు నర్సులు కనిపించారు. దగ్గరగా వెళ్ళి నిలుచున్నాడు.

మీరేనా రంగనాథ్ గారు అంటే! ఈమె ఇక్కడ ఎబార్షన్ చేయించుకున్నారు. ఒకవేళ ప్రమాదం అయితే మీ అడ్రస్సుకు తెలుపమన్నారు. అందుకే మీకు టెలిగ్రాం ఇచ్చాము. కానీ ఇంతలో పేషెంట్ ప్రమాదం నుంచీ బయటపడి బ్రతికారు. ఆమె ఇప్పుడు క్షేమం.

కొద్ది క్షణాలు అలా నిలుచుండిపోయాడు రంగనాథ్.

పద్మ కొంచెం కొంచెంగా తేరుకుని రంగనాథ్ వైపు చూసింది.

"క్షమించండి రంగనాథ్! శ్రీకాంత్ వలలో పడి ఇన్ని బాధలు తెచ్చుకున్నాను. ఆయన మామగారు వచ్చి తన కూతురుకు అన్యాయం జరుగుతుందని, కోర్టులో పెట్టి ఉద్యోగం ఊడగొడ్తానని బెదిరించడం వల్ల భయపడ్డ శ్రీకాంత్ నా వద్దకు రావడం తగ్గించారు. ఇంతలో నాకు నెల తప్పింది. కనీసం హాస్పిటల్‌కు వస్తానని చెప్పి కూడా తప్పుకున్నాడు. మా పెద్దవాళ్ళకు తెలిస్తే గోల అవుతుందని మిమ్మల్ని పిలిపించి మీకు శ్రమ కలిగించాను. సంఘంలో ప్రజల జీవనానికి కొన్ని నిర్దేశకమైన సూత్రాలు వున్నాయి. అందులోనూ స్త్రీకి ఇంకా అతి ముఖ్యమైన జాగ్రత్తలు వున్నాయి. అవి మరిచి పోయిన నేను ఫ్యాషన్స్, మోడరన్ భావాలు అంటూ మితిమీరి తిరిగాను. మీల్లాంటి వాళ్ళని పుట్టుకతో వృద్ధులు అని తలచాను. కాబట్టి నాకు తగినట్లుగానే శాస్తి జరిగింది. దాని ఫలితమే మీ హృదయంలో నా స్థానం పోగొట్టుకున్నాను. అది కాపాడుకొని వుండి వుంటే, మిమ్మల్ని నేను అర్థం చేసుకుని వుంటే మన ఆ కొత్త జీవితం ఎలా వుండేదో!

ఏం మాట్లాడని రంగనాథ్ తన బ్యాగ్ తీసుకొని హాస్పిటల్ గేటు వైపు నడుస్తూ ప్రయాణంకు సిద్ధం అయ్యాడు.



దీప్తినావల్— షబానా ఆజ్మీలోని నట సామర్థ్యాన్ని, స్మితాపాటిల్ అందాన్నీ సంతరించుకుని వుందంటరంతా.

## టి.వి.లో దీప్తి

బి.ఆర్. చోప్రా సీరియల్ సౌదాలో ఒక ముఖ్య పాత్రను చాలా అద్భుతంగా పోషిస్తున్న నటి దీప్తి.

